


# కరపత్రం

SINCE 2014

బుధవారం ఫిబ్రవరి 12 2025 | సంపుటి :0 | సంచిక : 121 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## సీఎం రేవంత్‌తో మందకృష్ణ మాదిగ భేటీ

### రాజకీయాలకు అతీతంగా ఎస్సీలకు మంచి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం: సీఎం రేవంత్



- ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశాన్ని చట్టబద్ధంగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
- అసెంబ్లీలో చర్చించిన తరువాత కేబినెట్ సబ్ కమిటీ మరియు న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి, తగిన నివేదికలను పరిశీలించామని వివరించారు.
- మంద కృష్ణ మాదిగ సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధతను అభినందిస్తూ, వర్గీకరణ ప్రక్రియకు తన పూర్తి మద్దతు ప్రకటించారు.
- వర్గీకరణలో తలెత్తే సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీ, న్యాయ కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం సూచించారు.

**ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలి**

పేజి 2లో

హైదరాబాద్: రాజకీయ ప్రయాజనాలకు అతీతంగా.. మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతినిధులు మంగళవారం (ఫిబ్రవరి 11) సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను చట్టబద్దంగా ముందుకు తీసుకువెళ్లామని తెలిపారు. అందులో భాగంగానే తొలుత అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీని నియమించడంతో పాటు న్యాయ కమిషన్ ఏర్పాటు చేశామని వివరించారు. సాధ్యమైనంత తొందరగా సదరు నివేదికలను తెప్పించి, కమిషన్ సిఫార్సులను కేబినెట్ లో, ఆ తర్వాత అసెంబ్లీలో ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం మంద కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా అభినందించారు.

వర్గీకరణ ప్రక్రియను ఒక నిబద్ధతతో చేపట్టిన ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని పేర్కొన్నారు. కాగా, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంద కృష్ణ మాదిగకు సూచించారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు.. కిటకిటలాడుతున్న 'మీ సేవ' కేంద్రాలు




మిగతాది 2లో

- కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు అవకాశాన్ని 'మీ సేవ' కేంద్రాల్లో ప్రారంభించడంతో, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.
- ఖైరతాబాద్ మీ సేవ కేంద్రం సహా అనేక కేంద్రాల్లో ప్రజల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి, సోమవారం సాయంత్రం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది.
- మీ సేవ వెబ్‌సైట్ సోమవారం రాత్రి నుంచి అందుబాటులోకి రావడంతో, ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకునే వీలుంది.
- ఇప్పటికే ప్రజాపాలన/కుల గణన/ప్రజావాణిలో దరఖాస్తు చేసినవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని

## తెలంగాణలో రూ.150 ఉన్న లైట్ బీరు.. రేట్లు పెంచాక ఎంతకు అమ్ముతున్నారంటే..




మిగతాది 2లో

## కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాద్ వాసులు మృతి

- ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా నుంచి తిరిగొస్తున్న 8 మంది తెలుగు యాత్రికులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.



2లో

## కులగణన సర్వే ఫారాలు పంపినం.. వివరాలు ఇవ్వండి:



కులగణన సర్వేపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వానికి సవాల్ విసిరిన సంగతి తెలిసిందే.. రీసర్వే చేస్తే కేసీఆర్ తో సహా తాను కూడా కులగణన సర్వేలో పాల్గొంటానని అన్నారు కేటీఆర్.

2లో

## రంగరాజన్ పై దాడి అమానవీయం..

### రాముని పేరుపై దాడులు చేస్తే సహించం: మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి: చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. రంగరాజన్‌ను మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం నాడు పరామర్శించారు. రంగరాజన్ తండ్రి ఎంవీ సౌందర్ రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని, నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. రామరాజ్యం పేరిట అరాచకాలు సాగిస్తే సహించేది లేదని, చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

పేజి 2లో



## మెట్రో రైలు విస్తరణపై హైకోర్టులో పిల్

హైదరాబాద్: మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

పేజి 2లో

## పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా..

### సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం



మిగతాది 2లో

- తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది.
- జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తెలంగాణ పిటిషన్‌పై పూర్తిస్థాయి విచారణకు అనుమతి ఇచ్చింది.
- త్రిసభ్య ధర్మాసనం తీర్పును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.
- సుప్రీంకోర్టు విచారణను ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేసింది.

# సంపాదకీయం

## కొత్త సమస్యల్లో వీసీల నియామకాలు

భారతదేశపు మొదటి ఉపరాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కమిటీ సూచన మేరకు భారత ప్రభుత్వం పార్లమెంటు చట్టం ద్వారా 1953లో 'విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం' (యూజీసీ)ను ఏర్పాటు చేసింది. దేశంలోని విశ్వవిద్యాలయాలను ఈ సంస్థ పరిధిలోకి తీసుకొచ్చి డిగ్రీలు ప్రదానం చేసే అవకాశం కల్పించడం ఈ సంస్థ బాధ్యత. విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం, నాణ్యమైన విద్యను బోధించడం, నాణ్యత కలిగిన పరిశోధనలు జరిగేలా చూడటం యూజీసీ బాధ్యత. డీమ్డ్ విశ్వవిద్యాలయాల స్థాపనలో మానవ వనరుల అభివృద్ధి శాఖకు యూజీసీ కమిటీల ద్వారా సిఫార్సు చేయటం, అర్హత కలిగిన విశ్వవిద్యాలయాలను, కళాశాలలను గుర్తించి వాటికి ఆర్థిక సహాయం చేయటమే కాకుండా, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో యూజీసీ ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఉత్కృష్ట ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలను గుర్తించి, స్వయం ప్రతిపత్తి హోదా కలిగించటం, ఆర్థిక సహాయం చేయటం, ఉన్నతమైన విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించటం మొదలైనవి యూజీసీ బాధ్యతలు.

దేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, పార్లమెంటరీ చట్టం ద్వారాబీ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర అసెంబ్లీ చట్టం ద్వారా ఏర్పాటవుతాయి. యూజీసీ కమిటీ సిఫార్సు మేరకు కేంద్రీయ విద్యాశాఖ యూజీసీ చట్టం ద్వారా విశ్వవిద్యాలయాలు ఏర్పాటవుతాయి. ఇక రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, ఆయా రాష్ట్ర శాసనమండలి, ప్రభుత్వాల చట్టం ద్వారా అనుమతులతో ఏర్పడతాయి. భారతదేశంలో ప్రస్తుతం 1000 పైచిలుకు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటిలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కాగా, దాదాపు 375 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, నాలుగు వందల పైచిలుకు రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇక పోతే 130 పైగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయాలు సమర్థంగా, ప్రగతి పథంలో పయనించాలంటే సమర్థత కలిగిన, మంచి అనుభవం కలిగిన విద్యావేత్తలను కులపతులుగా నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపకులపతులుగా ఎటువంటి వారిని నియమిస్తే విశ్వవిద్యాలయాలు బాగుపడుతాయో పలు కమిటీలు, రాధాకృష్ణ కమిటీ (1948), డాక్టర్ కొఠారి కమిటీ (1966), జ్ఞానం కమిటీ (1990), రామ్‌లాల్ పరీఖ్ కమిషన్ (1993) విలువైన సూచనలు ఇచ్చాయి. ఈ కమిటీలు కూడా మంచి పరిజ్ఞానం, పరిపాలన దక్షత కలిగిన వ్యక్తులను, విశ్వవిద్యాలయ ఉపకులపతులుగా నియమించడం మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేశాయి. పరీఖ్ కమిటీ అయితే ప్రభుత్వ అధికారులు కాకుండా విద్యాసంస్థల పరిపాలన అనుభవం కలిగిన వారిని నియమించటం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేసింది.

కొత్త యూజీసీ నిబంధనల ప్రకారం పరిశ్రమల విభాగం నుంచి గాని, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నుంచి గాని, పబ్లిక్ పాలసీ నుంచి గాని, ఇంకా పరిశోధన సంస్థల నుంచి గాని మంచి విద్యావేత్తలను విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా నియమించవచ్చు. ఈ ప్రతిపాదనలు కొత్త సమస్యను తీసుకువచ్చాయి. ఏ ఏ సంస్థలు నిపుణులు ఆయా సంస్థలకు అధిపతిగా ఉండటం మంచిది. ఒక సంస్థ నుంచి విద్యారంగంలో అనుభవం లేని వ్యక్తులను, విశ్వవిద్యాలయ వ్యవస్థలో పరిపూర్ణ జ్ఞానం లేని వ్యక్తులను ఉపకులపతులుగా నియమించటం ఆలోచించదగ్గ విషయం. ఇక పోతే విశ్వవిద్యాలయ రంగంలో మంచి అనుభవం కలిగిన సమర్థమైన వ్యక్తులను ఉపకులపతులుగా నియమించడం ఎంతైనా సమంజసం.

రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉపకులపతులను సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసిన మూడు పేర్లలో రాష్ట్ర గవర్నర్ ఒకరిని ఉపకులపతిగా నియమిస్తారు. ప్రస్తుతం సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీ మెంబర్లుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒకరు, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ద్వారా ఒకరు, యూజీసీ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. యూజీసీ కొత్తగా తెచ్చిన సవరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సభ్యుడి బదులుగా గవర్నర్ తరఫున సభ్యుడిని ప్రతిపాదించి రాష్ట్ర ప్రభుత్వాలలో ఒక అలజడి తీసుకొచ్చింది. యూజీసీ కొత్తగా తీసుకొచ్చిన సవరణను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యతిరేకించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం, విద్యావేత్తలూ వ్యతిరేకిస్తున్నారు. బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్పును వ్యతిరేకిస్తాయని అనటంలో సందేహం లేదు.

సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీల విషయానికొస్తే కేంద్ర విశ్వవిద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ నుంచి ఇద్దరు మెంబర్లు ఉండగా, ఒకరు విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కమిటీ నామినేట్ చేసిన వ్యక్తి కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురూ వచ్చిన అప్లికేషన్లు పరిశీలించి ముగ్గురు వ్యక్తులను కేంద్ర మానవ వనరుల శాఖకు పంపిస్తారు. ఆ శాఖ వీరి పేర్లను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. ఆ జాబితా నుంచి ఒకరిని కేంద్రీయ విశ్వవిద్యాలయ కులపతిగా

## తెలంగాణలో రూ.150 ఉన్న లైట్ బీరు.. రేట్లు పెంచాక ఎంతకు అమ్ముతున్నారంటే..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను 15 శాతం పెంచింది. సోమవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఒక్క బీర్ల కేస్ మీద 15 శాతం బేసిక్ ధర పెంచితే, దానికి కనీసం రూ. 250 నుంచి రూ. 280 వరకు వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో పాటు వివిధ రకాల పన్నులు జత కలుస్తాయి.

దీంతో రూ.150 ఉన్న లైట్ బీరు రూ.180 వరకు, రూ.160 ధర ఉన్న స్ట్రాంగ్ బీరు ధర రూ.200 వరకు పెరిగింది. అంటే తెలంగాణలో ఒక్కో లైట్ బీర్?పై 30 రూపాయలు, స్ట్రాంగ్ బీరుపై 40 రూపాయలు ధర పెరిగింది. అంతేకాదు.. పాత స్టాక్?ఉంటే.. వాటిపై ఎమ్మార్పీ లేబుల్స్?ను కూడా మార్చి పెంచిన రేటుకు అమ్మాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

రాష్ట్రంలో మద్యం ధరలను ప్రధానంగా బీర్ల ధరలు పెంచాలని లిక్కర్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర మద్యం మార్కెట్‌లో దాదాపు 60 శాతం వాటా ఉన్న మల్టీనేషనల్ బీర్ల కంపెనీ తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 30.1 శాతం అదనపు ధర చెల్లించాలని కోట్ చేసింది. ఈ కంపెనీ డిమాండ్‌నే మిగతా కంపెనీలూ అనుసరించాయి. ఈ నేపథ్యంలోనే రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని లిక్కర్ ధరల నిర్ణయ త్రిసభ్య కమిటీ ధరలను15 నుంచి 19 శాతం పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. 15 శాతం బీర్ బేసిక్ ధర పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇలా తెలంగాణలో బీర్ల ధరలు పెరిగాయి.

ఇప్పుడు రానున్నది వేసవికాలం కావడంతో బీర్ల సేల్స్ మరింత పెరగనున్నాయి. దీనికి తోడు ఐపీఎల్? కూడా రానుంది. దీంతో ఖజానాకు మరింత ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. వాస్తవానికి రాష్ట్రంలో మద్యం ధరలు పెంచొద్దని ముందుగా నిర్ణయం తీసుకున్నప్పటికీ.. పక్క రాష్ట్రాల్లో ధరలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. బీర్ల రేట్లు పెరగడంతో ప్రతినెలా దాదాపు రూ.300 కోట్ల వరకు అదనంగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు."సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం"అని మందకృష్ణ

## పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా.. సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పీజీ మెడికల్‌సీట్లలో స్థానికత కోటాపై తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తెలంగాణ పిటిషన్‌పై పూర్తిస్థాయి విచారణకు అనుమతించింది. అదే సందర్భంలో పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పును తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించింది.

త్రిసభ్య ధర్మాసనం తీర్పును దృష్టిలో ఉంచుకొని తమ పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే ముందు తాము విచారణ చేపడాతమని జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేసింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఏపీలో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకు పిజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలని సుమారు 100 మంది విద్యార్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఏపీ, తెలంగాణలో పిజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

విభజన తరువాత ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలనే నిబంధన ఉందన్న తెలంగాణ వాదనను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. 9వ తరగతి నుంచి 12వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం వాదించింది. తెలంగాణ ప్రాంతంలో చదివిన వారికి మాత్రమే ఈ స్థానికత వర్తిస్తుందని తెలిపింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర రీజియన్ లో ఎంబీబీఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఆంధ్రా, రాయలసీమల్లో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో పిజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులు అడ్మిషన్లకు అర్హత పొందారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేసింది.

## కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాద్ వాసులు మృతి

మొదటిపేజీ తరువాయి

జబల్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా కు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన లో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు.

జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదానికి గురైన వాహనం నంబరు AP29 W 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## కులగణన సర్వే ఫారాలు పంపినం.. వివరాలు ఇవ్వండి:

మొదటిపేజీ తరువాయి

కులగణన సర్వేపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వానికి సవాల్ విసిరిన సంగతి తెలిసిందే.. రీసర్వే చేస్తే కేసీఆర్ తో సహా తాను కూడా కులగణన సర్వేలో పాల్గొంటానని అన్నారు కేటీఆర్. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేటీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు కులగణన సర్వే ఫారాలు పోస్ట్ చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. మొన్నటి సర్వేలో పాల్గొనని మీరు ఇప్పుడు ఈ ఫారాల నింపి పంపాలని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కోరారు పొన్నం. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్.



తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మార్గదర్శకంగా కులగణన సర్వే చేపట్టిందని.. ఎవరి లెక్క ఎంతో తేలాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పారని అన్నారు. రాంగ్ డైరెక్షన్ పోయేలా బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని మండిపడ్డారు పొన్నం.మొన్నటి సర్వేలో పాల్గొనని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నామని అన్నారు.

ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశామని.. ఇప్పుడైనా వివరాలు ఇస్తే.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే హక్కు లేదని అన్నారు పొన్నం. బీజేపీకి చేతనైతే దేశవ్యాప్త సర్వేకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోవాలని.. నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

బీసీలకు న్యాయం చేసేలా కృషి చేస్తున్నామని.. మేధావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు.బీసీలలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తది కాదని..అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దని అన్నారు. ఎర్ర చొక్కా వేసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్ధతి కాదని.. ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నానని.. అంతమాత్రాన నేను నక్సలైట్ ను అవుతానా అంటూ ప్రశ్నించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు.. కిటకిటలాడుతున్న 'మీ సేవ' కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 'మీ సేవ' కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త దరఖాస్తులతో ఆయా కేంద్రాలకు తాకిడి పెరిగింది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుంచే స్వీకరణ ప్రారంభించారు. ఖైరతాబాద్‌లోని మీ సేవ కేంద్రానికి ఇవాళ ఉదయం నుంచే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు ఇచ్చేందుకు తరలివచ్చారు. వచ్చిన వారికి ఇబ్బంది లేకుండా అధికారులు క్యూలైన్ ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి నుంచి వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

### మళ్లీ దరఖాస్తు చేయనక్కర్లేదు

రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన/కుల గణన/ లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. 'ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నాం. కాబట్టి వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు' అని తెలిపాయి.

## మెట్రో రైలు విస్తరణపై హైకోర్టులో పిల్

మొదటిపేజీ తరువాయి

పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది.

తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలున్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

## రంగరాజన్ పై దాడి అమానవీయం..

### రాముని పేరుపై దాడులు చేస్తే సహించం: మంత్రి శ్రీధర్ బాబు

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని చెప్పారు. రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన తెలిపారు.

రంగరాజన్‌పై దాడి.. అసలేం జరిగింది..

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి జరిగింది. శుక్రవారం(ఫిబ్రవరి 7, 2025) ఉదయం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుంపుగా రంగరాజన్ ఇంటికి వెళ్లి రామరాజ్యం స్థాపనకు మద్దతు ఇవ్వాలని, తమ గ్రూప్‌కు ఆర్థిక సాయం చేయాలని, చిలుకూరు ఆలయ బాధ్యతలు తమకు అప్పగించాలని కోరారు. దానికి రంగరాజన్ నిరాకరించడంతో దాడికి దిగారు. దాడిని అడ్డుకోబోయిన రంగరాజన్ కుమారుడిని కూడా కొట్టినట్టు సమాచారం.తాము ఇక్ష్వాకు వంశస్థులమని, ఆలయ పరిధిలో ఈ గోత్రం ఉన్నవారిని, శాస్త్రం నేర్చేవారిని ఎందుకు గుర్తించడం లేదని రంగరాజన్‌ను ప్రశ్నించారు. ఊరికే కోర్టులో కేసులు వేస్తే ఏం లాభమని, తాము చెప్పినట్టు వినాలన్నారు. ఉగాది వరకు టైం ఇస్తున్నామని, రామరాజ్య స్థాపనకు సహకరించకపోతే తాము రామని, వచ్చేవారు వచ్చి పనిచేసుకుని వెళ్తారని హెచ్చరించారు. కాగా.. ఈ ఘటనపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారితో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ స్పందిస్తూ.. తనపై 20 మంది దాడి చేశారని, పోలీసులకు కంప్లయింట్ చేశానని చెప్పారు. ఈ దాడిలో ప్రధాన నిందితుడు వీరరాఘవ రెడ్డితో పాటు మరికొందరిని మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.

# ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఉన్నత విద్యా సంస్థలలో అక్రిడిటేషన్లు మరియు ర్యాంకింగ్ కోసం పరిశోధన మరియు నాణ్యత హామీ యొక్క ప్రాముఖ్యత పై 5రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం.












**ఖమ్మం రూరల్ కరపత్రం ప్రతినిధి:-**
స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో నేడు ఉన్నత విద్యా సంస్థలలో అక్రిడిటేషన్లు మరియు ర్యాంకింగ్ కోసం పరిశోధన మరియు నాణ్యత హామీ యొక్క ప్రాముఖ్యత పై 5రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను కళాశాల చైర్మన్ కాటేపలీ నవీన్ బాబు ప్రారంభించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ముఖ్యంగా యువతకు నాణ్యమైన విద్యను అందించడం వారికి అవసరమైన పుణ్యాలు సామర్థ్యాలను సమకూర్చే బాధ్యతను ఉన్న విద్యా వ్యవస్థ కప్పగించారని జాతీయ అంతర్జాతీయ అక్రిడిటేషన్ ర్యాంకింగ్ బాడీలను ఏర్పాటు చేయడం ద్వారా ఉన్నత విద్యా వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు దార్శనికులు విధాన రూపకర్తలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో సృజనాత్మకత ప్రతిభ అనుకూలత పరిశోధన దృక్పథాన్ని పెంపొందించడానికి నాణ్యమైన ఉన్నత విద్య అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ జమ్ముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యా సంస్థలకు క్వాలిటీ అష్యూరియన్స్ అనేది పాలసీలు వైఖరులు చర్యలు మరియు ప్రక్రియలను సూచిస్తుందని నాణ్యతను నిర్వహించడం మరియు మెరుగుపరచడం కొరకు అక్రిడిటేషన్ అనేది ఒక మూల్యాంకనాన్ని సూచిస్తుందని ఒక సంస్థ సర్టిఫికెట్ అర్హత కలిగి ఉందా లేదా, దానికి గ్రాడిగేట్లు నిర్దిష్ట ఉద్యోగానికి అర్హులుగా ఉన్నారా లేరా అనేది చాలా ముఖ్యమని, సాంకేతిక పరిజ్ఞానం విద్యా సంస్థలను పర్యవేక్షించే మరియు మూల్యాంకనం చేసే విధానాన్ని మార్చిందని, ఇది అక్రిడిటేషన్ ప్రక్రియను మరింత డైనమిక్గా మరియు ప్రతిస్పందనాత్మకంగా మార్చడానికి కూడా సహాయపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఏ పతాంజలి శాస్త్రి మాట్లాడుతూ కళాశాలలోని ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (IQAC) సంస్థ యొక్క విద్యా మరియు పరిపాలనా పనితీరు నాణ్యతను మెరుగుపరచడానికి బాధ్యత వహిస్తుంది. సంస్థ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు నిర్ధారించడానికి మరియు మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తించడానికి %×ూాజ%లు పనిచేస్తాయని, గుర్తింపు పొందడానికి నాణ్యత చాలా ముఖ్యమైనది ఎందుకంటే ఇది ఒక సంస్థ స్థిరపడిన ప్రమాణాలను పాటించడంలో నిబద్ధతను ప్రదర్శిస్తుంది, ఇది గుర్తింపును మంజూరు చేయడానికి ఒక అక్రిడిటేషన్ సంస్థకు పునాదిబీ ముఖ్యంగా, అక్రిడిటేషన్ సాధించడం అంటే ఒక సంస్థ స్థిరంగా అధిక-నాణ్యత ఉత్పత్తులు, సేవలు లేదా విద్యను అందిస్తుందని, వాటాదారులతో నమ్మకాన్ని పెంచుకుంటుందని మరియు మార్కెట్లో దాని ఖ్యాతిని పెంచుకుంటుందని, తరచుగా వ్యాపార అవకాశాలు మరియు పోటీ ప్రయోజనాన్ని పెంచుతుందని సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ మరియు ర్యాంకింగ్లు ఇంజనీరింగ్ కళాశాలలకు నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థులను ఆకర్షించడం మరియు నిధులను పొందడం వంటి అనేక విధాలుగా సహాయపడతాయని, విద్యా సంస్థలు మరియు కార్యక్రమాల ఉన్నత స్థాయిని అంచనా వేయడానికి మరియు ధృవీకరించడానికి అక్రిడిటేషన్ ఒక ముఖ్యమైన పద్ధతని సంస్థ యొక్క విధానాలు, విధానాలు మరియు ఫలితాల క్రమబద్ధమైన అంచనా అవి అక్రిడిటింగ్ ఏజెన్సీలు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ణయించడంలో సహాయపడుతుందని ప్రభుత్వం మరియు ఇతర ఉన్నత విద్యా సంస్థలచే గుర్తించబడిన ఈ సంస్థలు, సంస్థ నాణ్యత మరియు నిరంతర అభివృద్ధి కోసం ప్రమాణాలను కలిగి ఉందని నిర్ధారించుకోవడానికి సైట్ సందర్శనలు, స్వీయ-అధ్యయనాలు మరియు విషయ-నిపుణులచే అంచనాలు వంటి కఠినమైన మూల్యాంకన ప్రక్రియను ఉపయోగిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ గతంతో పోలిస్తే, నేటి విద్యావ్యవస్థ ఇంటరాక్టివ్ లెర్నింగ్, విమర్శనాత్మక ఆలోచన మరియు సాంకేతికత ద్వారా జ్ఞానం యొక్క ఆచరణాత్మక అనువర్తనంపై గణనీయంగా ఎక్కువ దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ నేరవల్లి జయమ్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం మరియు ఏఐడీ విభాగాధిపతి ఎం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగాధిపతి దాసరి రమేష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి విజయలక్ష్మి, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి – మాజీ ఎంపీ నామ





**హైదరాబాద్ కరపత్రం ప్రతినిధి:-**
త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల శ్రేణులు, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొనేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై చొరవగా స్పందిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నామ సూచించారు. ఎంపీపీ, జడ్పీ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాక్బుల్, ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, రఘునాథపాలెం మండలం, ఖమ్మం కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొంగిడి త్రిషను ఆదర్శంగా తీసుకుని క్రికెట్ రంగంలో రాణించాలి..

**- 3 జిల్లాల ఫ్రెండ్లీ బాలికల క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన DSDO. సునీల్ రెడ్డి..**

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**
ప్రతి ఒక్క క్రికెట్ క్రీడాకారిణి భారత క్రికెట్ ప్లేయర్ గొంగిడి త్రిషను ఆదర్శంగా తీసుకొని క్రికెట్ రంగంలో ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి (DSDO) సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట 3 జిల్లాల అండర్ 14 బాలికల విభాగ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల ప్రావిణ్యతను క్రీడలలో గల మెళకువలను సూచించి మాట్లాడారు.. ప్రతి విద్యార్థికి విద్య ఎంతో అవసరమని ఆ విద్యతోపాటు క్రీడలు కూడా తప్పనిసరిగా మారాయని ఆయన అన్నారు. క్రీడలు శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తూనే..



భవిష్యత్తులో సర్కారీ కొలువులు కొట్టటేందుకు స్పోర్ట్స్




దృవపత్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు వారికి నచ్చిన, ఆసక్తిగల క్రీడా రంగంలో రాణించే విధంగా తల్లిదండ్రుల కృషి ఉండాలని ఆయన సూచించారు.
ఈ పెండ్లి క్రికెట్ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా క్రీడాకారిణి యమున 95 పరుగులు సాధించి టోర్నమెంట్ కి ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కోచ్ లు మహమ్మద్ మతీన్, గౌస్, ఉపేందర్, సీనియర్ ఉమెన్ క్రికెటర్ పద్మ, శివ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.

**- జర్నలిస్టులు జానిపాషా, చక్రవర్తి..**

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**
రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శు భాకాంక్షల వెల్లువ వెల్లువెత్తింది.. ఈసందర్భంగా ఖమ్మం







జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈమేరకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రముఖ జర్నలిస్టులు జానిపాషా ఎస్,కె., టీ.ఎస్ చక్రవర్తి తదితరులున్నారు..

# కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**
బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కృష్ణ



ఈనెల 17వ తారీఖున అది నేత పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా క శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కేసీఆర్ ఆర్ జె సి కృష్ణ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన గురించి ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను అధినేత కేసిఆర్ కు కృష్ణ వివరించారు. ఖమ్మం ప్రజలు ఎదుర్కొన్న



మున్నేరు వరద సమస్యను ప్రత్యేకించి ఆరా తీసిన అధినేత కేసిఆర్.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటర్నింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బీసీల పక్షాన మొండి వైఖరి వహిస్తున్న. ప్రభుత్వ విధానంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ ప్రమాదానికి గురైన వానరానికి వైద్య సేవలు అందించిన రాజన్న ఆలయ వెటర్నరీ ఉద్యోగ సిబ్బంది.

**వేములవాడ కరపత్రం ప్రతినిధి:-**
పట్టణం లోని భీమేశ్వరాలయం వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మీద పడి కరెంట్ షాక్ కు గురైన వానరానికి అటు వైపుగా వెళ్తున్న ఆలయ ఉద్యోగులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖ వారికి ఫోన్ చేసి విద్యుత్ ప్రమాదం నుండి కాపాడారు. కోతికి తీవ్రమైన విద్యుత్ షాక్ కు గురవ్వగా అక్కడే ఉన్న ఆలయ సిబ్బంది వెంటనే స్పందించి ఆలయ గోశాల అసిస్టెంట్ వెటర్నరీ సిబ్బంది తరుణ్, మణి సాయి లకు ఫోన్ చేసి,



వానరానికి సత్వర వైద్యం అందించి కాపాడటం జరిగింది.
మూగ జీవి ప్రాణం కాపాడటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# తుంబూరు దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..



**ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-**
రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జనమ్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువవెల్లువెత్తింది.. ఈసందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈమేరకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో గార్ల మండలం, & మర్రిగూడెం గుండా.వెంకట్ రెడ్డి, జాటోత్ ఝాన్సీ లక్ష్మి, మాజీ జెడ్పిటిసి అజ్మీర శంకర్, మాజీ సర్పంచ్ రమేష్ బాబూలాల్ కీర్తి, చిత్ర రెడ్డి, కీర్తి, అశోక్ తదితరులున్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత ను కలిసి వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర ఓబీసీ మోర్చా, బీజేపీ పార్టీ నాయకులు

- గ్రామకంఠంలో ఇంటి టాక్స్ లు తీసుకోవాలి
- డంపింగ్ యార్డ్ చెత్త లారీలు రాకుండా తగు చర్యలు తీసుకుని, నో ఎంట్రీ బోర్డులు పెట్టాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది .
- జవహర్ నగర్ పోలీస్ హౌస్ ఆఫీసర్ సీఐ ఎస్ సైదయ్యకి డంపింగ్ యార్డ్ చెత్త బండ్లు రాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.





" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి "

జవహర్ నగర్ లో విపరీతంగా కాలుష్యం వెదజల్లుతూ, ప్రజలను ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి అనుమతులు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా వెళుతూ ప్రమాదకరంగా మారిన జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ లారీలు రాకుండా ఆపాలి మరియు ఫైరింగ్ రేంజ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద అలాగే అంబేద్కర్ నగర్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ వాహనాలకు అనుమతి లేదు అనే సూచిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలి.మరియు జవహర్ నగర్ లోని గ్రామకంఠంలో నివసించే వారికి మరియు ఇల్లు కట్టుకున్న అర్హులైన వారికి వెంటనే హౌస్ టాక్స్ తీసుకోవాలి. అది కూడా సరైన డాక్యుమెంట్ చెక్ చేసి వారి పేరు ఆన్లైన్లో వచ్చే విధంగా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, అధికారులు,అధికార పార్టీ నాయకులు.అయ్యా మున్సిపల్ కమిషనర్
అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుడు నాయకులారా.తాయి బజార్ వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ, షాపు లైసెన్సుల మీద ఉన్న శ్రద్ధ,రోడ్డుమీద డబుల్ ట్యాక్స్ వసూలు చేయాలన్న శ్రద్ధ, ప్రేమ జవహర్ నగర్ ప్రజల మీద మరియు వాళ్ళ ఆరోగ్యం మీద లేకపాయే.గతంలో జవహర్ నగర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే చెత్త లారీలు రాకుండా తీర్మానం తీసారు.మరి ఇప్పుడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అయినాక చెత్త లారీల పైన ఎందుకు ఇంత ప్రేమ.లేక రాంకీసంస్థతో ఏమైనాచీకటి ఒప్పందాలాఅలాగే గ్రామ కంఠంలో నివసిస్తున్న మరియు ఇల్లు కట్టుకొని ఉన్నవారికి సరైన టాక్స్ తీసుకోవట్లేదు మరియు ఆన్లైన్లో ఎటువంటి డాక్యుమెంట్ కానీ సరైన ఎంట్రీలు కానీలేవు ఇదే విషయంపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే చాలా సార్లు కంప్లైంట్ చేసినా కూడా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కమిషనర్ మరియు పాలక వర్గం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని, అవస్థను పక్కన పెట్టి కేవలంతాయి బజార్ టాక్స్ లు వసూలు చేయడం పైనే దృష్టి సారించారు.ఈసందర్భంగా జవహర్ నగర్ ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా జిహెచ్ఎంసి చెత్త లారీలను రానీయకుండా పాలక మండలితీర్మానం చేసి నిషేధ సూచిక బోర్డులు పెట్టేవరకు చిరు వ్యాపారస్తులు ఎవరూ తాయి బజార్ టాక్స్ కట్టకూడదు.
గ్రామ కంఠంలో నివసించే ప్రజలకు కనీసం ఇప్పటివరకు ఇప్పటివరకు మాన్యువల్ గా కట్టిన టాక్స్ లైన ఆన్లైన్లో ఎంట్రీ చెయ్యకపోగా హోల్డర్ అఫ్ ది ప్రాపర్టీ అని ఇస్తున్నారు అందుకుగాను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కూడా అర్హత లేకుండా పోతుంది మరియు నల్ల కనెక్షన్ కూడా ఇవ్వడం లేదు.ఇప్పటికైనా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు పాలక మండలి కళ్ళు తెరిచి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి చెత్త లారీల రాకపోకలపై నిషేధం విధించి,చెత్తవాహనలు రావద్దని బోర్డులను నిర్మాణం చేయాలి,మరియు గ్రామ కంఠంలో నివసించే ఇండ్లకు ఆన్లైన్లో మరియు సరియైన డాక్యుమెంటేషన్ తో ఇంటి టాక్స్ ఇవ్వాలి జి హెచ్ ఎం సి చెత్త డంపింగ్ వాహనాలు మరియు ఇంటి టాక్స్నువిషయంపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రాష్ట్ర ఓ బి సిమోర్చా మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఇక్కడి ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, నోముల సాయినాథ్, విగ్నేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా చెప్పారు

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు సిడిపిఓ హేమా భార్గవి మేడం

- శివంపేట్ మండల వ్యాప్తంగా అంగన్వాడీలను ఆకస్మికంగా తనిఖీ
- చిన్నారి పిల్లలను అక్షరాలను అడిగి చిన్నారుల ప్రతిభను పలకరించిన
- అంగన్వాడీ టీచర్లు సెంటర్లలో ఏవైనా సమస్యలు నెలకొంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలి
- నర్సాపూర్ సిడిపిఓ హిమా భార్గవి





**కరపత్రం తెలుగు దినపత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా శివంపేట మండలం లోని అంగన్వాడి కేంద్రాలను నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవిఆకస్మిక తనిఖీ చేశారు, మండలంలోని గోమారం నవపేట్ భిక్య తండా పిలుట్ల అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులు ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ కార్యాలయం తెలియజేయాలనిసూచించారు. ఆరోగ్య లక్ష్మి భోజనానికి వచ్చే తల్లులనుపలకరించి ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి తమ తమ చిన్నారి పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలని వారికి విద్యా బోధనలు చేసి ప్రయోజకులు చేయడానికి అంగన్వాడి సెంటర్లు పనిచేస్తున్నాయని అదేవిధంగా గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్య భద్రతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వాటిని సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, విదుల పట్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు . అంగన్వాడి కి వచ్చే పిల్లలకు ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు తప్పనిసరిగా నేర్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటువంటి చిన్నారి పిల్లలను ఆడిస్తూ వారు నేర్చుకున్నటువంటి అక్షరాలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం నర్సాపూర్ మండలం తుజల్పూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని కూడా సందర్శించారు. అంగన్వాడి టీచర్లను అంగన్వాడి నిర్వహణలో ఏదైనా సమస్య ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని పిల్లల పట్ల చక్కటి శ్రద్ధతో అంగన్వాడి సెంట్రల్ రను కొనసాగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట సూపర్వైజర్ సంతోష, వసుమతి పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి వారి జాతర ఉన్నందున మేడ్చల్ రైల్వే బ్రిడ్జిని త్వరగా ప్రారంభం చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు. పట్లోళ్ల విక్రమ్ రెడ్డి
- మహా శివరాత్రికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో

" కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి "



మేడ్చల్ పట్టణం లో వచ్చే శివరాత్రి మరియు రామలింగేశ్వర. స్వామి జాతరను పురస్కరించుకొని ఆలయానికి వేలాదిగా తరలివెళ్ళే ప్రజల సౌకర్యార్థం తమ దృష్టిలో పెట్టుకొని మేడ్చల్ రైల్వే బ్రిడ్జి వద్ద పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేసి వారికి రోడ్డును ప్రారంభించాలి,అని రైల్వే అధికార్లు అన అధికారులు మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడిన బిజెపి రాష్ట్ర నాయకులు, పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు జెల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ నేతలతో కలిసి రైల్వే బ్రిడ్జిని సందర్శించిన సందర్భంగా ఆయన పై విధంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కిషన్ రావు,పాతూరి సుధాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్,నాయకులుజాకట ప్రేమ్ దాస్,లవంగ శ్రీకాంత్,శ్రీనివాస్ గౌడ్,మైసరి రాజు,మాజీ సర్పంచ్ మురళీ గుప్తా,ధాత్రిక లక్ష్మణ్,సీఎంరాజు,ఈశ్వర్,సాయి కుమార్,నర్సింగ్ రావు,ఎన్ శ్రీనివాస్ గౌడ్,యువమోర్చ రాష్ట్ర నాయకులు అర్జున్ రాగం,కంచుకట్ల మహేష్, కానుగంటి వంశీ,గౌళికర్ మహేష్,వంశీధర్ రెడ్డి,ప్రణయ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# కన్నుల పండుగ వలె బ్రహ్మోత్సవాలు...

- సుదర్శన హెూమం, ప్రత్యేక పూజలు...

కరపత్రం శంకర పట్నం ఫిబ్రవరి 11







కన్నుల పండగ వలె శ్రీ మత్స్య స్వామి బ్రహ్మోత్సవాలు,అంగరంగ వైభవంగా భక్తుల శ్రీ మత్స్యగిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం సుదర్శన హెూమం వేద పండితుల మంత్ర ఉత్సవాలు ఆశిష్య భక్తజనం నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి మాట్లాడారు. దశావతారా లోని ఒక అవతారమైన, కోరిన కోరికలు తీర్చి భక్తుల ఇండ్లలో కొంగుబంగారమై వెలిసే శ్రీ మత్స్య గిరింద్ర స్వామి, 20 25 బ్రహ్మోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాలను, ప్రతి ఏటా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, పౌర్ణమి రోజున జాతర ఈ నెల 19 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో కే సుధాకర్, ఆలయ ప్రధాన అర్చకులు మురళీధరచార్యులు, వేద పండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు, ఆశేష భక్త కోటి జనం తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 11.**

మంగళవారం రోజు కరీంనగర్ లోని కేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ సోదరుడు పంచాయతీ రాజ్ ఏఈఈ మోత్కూరి వంశీకృష్ణ గౌడ్ హారిత ల కుమారుడి నామకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మంథని ముత్తారం కమాన్పూర్ రామగిరి మండల యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ డివిజన్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, కమాన్పూర్ మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజు, మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, ముత్తారం మండలం అధ్యక్షులు వినీత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజమహేంద్ తదితరులు పాల్గొన్నారు.